నేటి కందం- నేటికి అందం



తగదీరగ"వెంకన్న"కు
నగణితమగు యావదాస్థి నర్పణ జేయన్
నగసప్తకమున వెలిగెడి
భగవంతుడు బ్రోచుగాత భాస్కరరావున్ !!

హైదరాబాద్ కు చెందిన ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి భాస్కరరావు తన యావదాస్థిని (దాదావు 4 కోట్లు) వెంకటేశ్వర స్వామికి సమర్పించారు



-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం


తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com



చురక

పార్టీలకు క్షేత్రస్థాయి
పట్టుంటెనే గెలుపు
అధికారం కొరకు నేడు
అదే మూలమలుపు
ప్రతిచోట మేమే అంటూ
ప్రగల్భాల జోరెందుకు
రెఫరెండం ఇదీ అంటూ
రెచ్చిపోయె తీరెందుకు



-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శనివారం 26-7-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:263 పేజీలు:6 వెల: రూ.1/-


## శివాలయాలపై బాంబులు వేసిన ఎఫ్-16 యుద్ధ విమానాలు: కంబోడియా రక్షణశాఖ



న్యూఢిల్లీ, జులై 25:కంబోడియా రక్షణ శాఖ ఇవాళ కీలక ప్రకటన చేసింది. థాయ్‌ల్యాండ్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలు.. బోర్డర్ వద్ద ఉన్న ఆలయాలపై బాంబు దాడి చేసినట్లు పేర్కొన్నది. కంబోడియా భూభాగంలోకి చొరబడిన ఆ యుద్ధ విమానాలు.. నాలుగుసార్లు బాంబులు వేసినట్లు రక్షణ శాఖ ప్రతినిధి, లెఫ్టినెంట్ జనరల్ మాలీ సొచియటా తెలిపారు. ఇవాళ మీడియాతో ఆ ప్రతినిధి మాట్లాడారు.

మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 12.40 నిమిషాల్లోపు థాయ్ ఫైటర్ విమానం ఆ బాంబు దాడి చేసినట్లు చెప్పారు. ప్రీహ్ వియార్ ఆలయం, వాట్ కియో శిఖ రికి స్వర్, తా క్రబే ఆలయంపై బాంబులను జారవిడిచినట్లు తెలిపారు. వాట్ కియా శిఖ రికి స్వరక్ ఆలయంపై రెండు సార్లు బాంబులు వేసినట్లు కంబోడియా రక్షణ శాఖ ప్రతినిధి వెల్లడించారు. థాయ్‌ల్యాండ్ భారీ స్థాయిలో క్లస్టర్ బాంబులను వాడినట్లు కంబోడియా ఆరోపించింది. క్లస్టర్ బాంబుల వినియోగాన్ని కంబోడియా ఖండించింది. ఆ బాంబుల వల్ల లాంగ్ టర్మ్ డ్యామేజీ ఉంటుందని ప్రతినిధి తెలిపారు. అంతర్జాతీయ చట్టాలను థాయ్ ఉల్లంఘించినట్లు ఆరోపించారు. ఇది యుద్ధ నేరాల కిందకు వస్తుందన్నారు.

ప్రీహ్ వియార్‌ను హిందువుల ఆలయంగా గుర్తించారు. ఇక్కడ శివ లింగం ఉన్నది. ఇది చాలా ప్రాచీనమైంది. ఖైమర్ రాజులు దీన్ని నిర్మించారు. డాంగ్‌రేక్ పర్వత శ్రేణుల్లో ఈ ఆలయం ఉన్నది. ఈ ఆలయం కంబోడియాలో ఉన్నట్లు హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టు 1962లో తేల్చింది. 2008లో ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించారు. ఇక్కడ శివుడిని శిఖరేశ్వరుడిగా, భద్రేశ్వరుడిగా పూజిస్తారు.

ప్రసాత్ తా క్రబే ఆలయాన్ని కూడా ఖైమర్ రాజులు నిర్మించారు. దీన్ని ప్రసాత్ తా ఖైవా అని కూడా పిలుస్తారు. అంగ్‌కార్ పాలకుల స్వర్ణయుగం సమయంలోనే ఈ వివాదాస్పద ఆలయం నిర్మించబడినది. హిందువులు పూజించే శివుడికి అంకితంగా ఈ ఆలయాన్ని 11వ శతాబ్దంలో నిర్మించారు. కంబోడియాలో ఇటీవల ఈ ఆలయం టూరిస్టు కేంద్రంగా మారింది.

## అరుదైన ఘనత సాధించిన ప్రధాని నరేంద్రమోడీ..

### -ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డు బ్రేక్

న్యూఢిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );:భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అరుదైన ఘనతను సాధించారు. నేటికి.. అనగా 2025, జులై 25 నాటికి ఎక్కువ కాలం దేశానికి ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు.వరుసగా మూడో సారి ప్రధానమంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ.. నేటి వరకూ 4,078 రోజులు ఆ పదవిలో ఉన్నారు. దేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన తొలివ్యక్తిగా తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిలిచారు. తాజాగా మోడీ సాధించిన ఘనత గతంలో ఇందిరాగాంధీ పేరుపై ఉండేది. 1964 నుంచి 1977 మధ్యకాలంలో ఆమె 4077 రోజులు దేశప్రధానిగా పనిచేశారు. జవహర్ లాల్ నెహ్రూ ఆగస్టు 15,1947 నుంచి మే 27,1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులపాటు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ రికార్డును ఇప్పట్లో ఎవరూ అధిగమించలేరని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కాగా.. మోడీ ప్రధాని కాకముందు 2001 నుంచి 2014 వరకు .. 14 సంవత్సరాలపాటు గుజరాత్ కు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

## మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు.. త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం : ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

హైదరాబాద్, జులై 25:స్పేస్‌లో ఉన్న ఉపగ్రహాల సంఖ్యను భారత్ రాబోయే రోజుల్లో మూడురెట్లు పెంచుతుందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయని పేర్కొన్నారు. 'భారత అంతరిక్ష కార్యక్రమం- విజయాలు, సవాళ్లు, భవిష్యత్ దిశ' అనే అంశంపై ఆయన మాట్లాడారు. 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుందన్నారు. ఈ ఏడాది ఇస్రో 12 లాంచ్ వెహికిల్ మిషన్లను ప్లాన్ చేస్తోందన్నారు. ఇందులో నాసా-ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఔమోంఖీ)ని భారత్ జీఎల్ఎలవీ-ఎఫ్ 16 జులై 30న ప్రయోగించనున్నట్లు తెలిపారు. ఇస్రో సొంతంగా ఇంటర్నేషనల్ స్పేషన్ సెంటర్‌ను నిర్మిస్తుందని తెలిపారు. తమకు సొంత ల్యాండింగ్ మిషన్ సైతం ఉందన్నారు. ప్రస్తుతం 55 భారత ఉపగ్రహాలు అంతరిక్షం నుంచి ప్రజలకు సేవలందిస్తున్నాయని.. రాబోయే మూడేళ్లలో వాటి సంఖ్య దాదాపు మూడురెట్లు పెరుగుతుందన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉందని.. దాంతో కొత్త ఉపగ్రహాలను ప్రయోగించాల్సి ఉందన్నారు. ఇస్రో ఈ దిశగా పని చేస్తుందన్నారు.

భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుందన్నారు. మొదటి మాడ్యూల్‌ను 2028లో కక్ష్యలో ఉంచనున్నట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో సంస్కరణలు తీసుకువచ్చే పని జరుగుతుందన్నారు. గతంలో ఇస్రో సర్వీస్ బేస్డ్ మోడల్‌లపై పని చేసిందని.. ఇప్పుడు వాణిజ్య అవకాశాలను వినియోగించుకోవాలనుకుంటుందన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత భారత్‌తో జపాన్ భాగస్వామ్యం కావాలనే కోరికను వ్యక్తం చేసిందన్నా రు. సంయుక్తంగా జాక్సాతో కలిసి చంద్రయాన్-5, లూపెక్స్ మిషన్‌పై కలిసి పని చేయనున్నట్లు తెలిపారు. ఉపగ్రహాన్ని కలిసే తయారు చేస్తు న్నామని.. దాన్ని జపాన్ ప్రయోగిస్తు ఒదన్నారు. చంద్ర యాన్-3 ల్యాండర్ 1,600 కిలోలు, కొత్త ఈ కొత్త మిషన్ 6,600 కిలోలు బరువు ఉంటు ఒదన్నారు. రాబోయే రెండేళ్లలు పెద్ద వార్తలు వింటారన్నారు. రాబోయే మూడు నెలల్లో ఇస్రో అమెరికా 6,500 కిలోల కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని భారత్ రాకెట్ నింగిలోకి తీసుకెళ్తుందని చెప్పారు. శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.4వేలకోట్ల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించిందని చెప్పారు. గగన్ యాన్ మిషన్ కింద 2027 తొలి త్రైమాసికంలో భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపాలని భావిస్తున్నది. ఇదిలా ఉండగా.. ఇస్రో ఇప్పటి వరకు 3.4దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. ఆయా దేశాలకు సొంతంగా సాంకేతిక లేకపోవడంతో వాటిని ఇస్రో ప్రయోగించింది. గత పదేళ్లలో ఇస్రో మొత్తం 518 ఉపగ్రహాలను ప్రయోగించిందని నారాయణన్ అన్నారు.

## కుప్పకూలిన పాఠశాల భవనం..నలుగురు మృతి



రాజస్థాన్, జులై 25:రాజస్థాన్ లోని ఝులావర్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉన్నత ప్రాథమిక పాఠశాల భవనం పైకప్పు కూలి విద్యార్థులపై పడటంతో.. నలుగురు మృతి చెందారు. మరో 20మంది చిన్నారులకు గాయాలు కావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా.. శిథిలాల కింద చిక్కుకున్న విద్యార్థుల్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక నివాసితులు, పోలీసులు, అధికారులు సహాయక చర్యల్ని వేగవంతం చేశారు. శిథిలాల కింద పలువురు విద్యార్థులు చిక్కుకోగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

## రాష్ట్రపతి భవన్లో వివిధ కార్యక్రమాల ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 25:రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈరోజు తో (2025, జులై 25)తో మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు.

తన పదవీకాలంలో మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి భవన్, ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌లో చేపట్టిన వివిధ ముఖ్యమైన కార్యక్రమాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అవి:

దివ్యాంగులకు అనుకూలంగా ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌ను మార్చినట్లు ప్రకటన. పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పర్సన్స్ విత్ ఫిజికల్ డిజెబిలిటీస్ సిఫారసు చేసిన 50 పాయింట్లను అమలు చేసిన అనంతరం రాష్ట్రపతి భవన్, అమృత్ ఉద్యాన్, రాష్ట్రపతి భవన్ మ్యూజియం దివ్యాంగజనులకు అనుకూలమైన ప్రాంగణాలుగా మారాయి.

22 భారతీయ భాషల్లో రాష్ట్రపతి భవన్ వెబ్‌సైట్ల ప్రారంభం. రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి.

ప్రెసిడెంట్స్ ఎస్టేట్ ను సందర్శించే వారికి, నివాసితులకు వివిధ మౌలిక వసతుల ప్రారంభం. వాటిలో రాష్ట్రపతి నిలయంలో విజిటర్ ఫెసిలిటేషన్ సెంటర్, హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో నిలయం నికుంజ్, మషోబ్రాలోని రాష్ట్రపతి నివాస్‌లో కెఫెటేరియా, సావనీర్ షాప్, రిసెప్షన్, ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌లో పునరుద్ధరించిన వ్యాయామశాల ఉన్నాయి. 250కి పైగా వస్తువులను వేలం వేసేందుకు ఈ-ఉపహార్ సీజన్ 2 ప్రారంభం. వేలం నుంచి వచ్చే మొత్తాన్ని చిన్నారుల సంక్షేమానికి దోహదపడే కార్యక్రమాలకు విరాళమిస్తారు. మార్చి 2027 నాటికి రాష్ట్రపతి భవన్లో సున్నా కర్బన ఉద్గారాలు సాధించే కార్యక్రమాల ప్రారంభం.

వివిధ కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. గత మూడేళ్లలో రాష్ట్రపతి భవన్‌తో ప్రజల సంబంధాలను బలోపేతం చేసేలా అనేక నిర్ణయాలు తీసుకోవడం, పనులు చేపట్టడం సంతృప్తికరమైన విషయమన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను, ముఖ్యంగా వెనుకబడిన, అణగారిన వర్గాల వారిని దేశాభివృద్ధి ప్రయాణంలో భాగం చేయడమే మా లక్ష్యం. దివ్యాంగజనులకు అనుకూలంగా రాష్ట్రపతి భవన్ మారడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని కొత్త కార్యక్రమాలు చేపడతామన్న విశ్వాసాన్ని రాష్ట్రపతి వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

### - ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు

న్యూ డిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూ కశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడి ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం తెలిపింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.ఈ పిటిషన్‌ను అనుమతిస్తే మిగతా రాష్ట్రాల నుంచి కూడా డీలిమిటేషన్‌పై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. జమ్ము కశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్ము కశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విపక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## కార్గిల్‌లో భారత్ విజయానికి 26 ఏళ్లు..ఈ ఘట్టాన్ని స్మరించుకొంటూ నేడు 'మై భారత్' యువ వాలంటీర్ల "కార్గిల్ విజయ్ దివస్ పాదయాత్ర"

న్యూఢిల్లీ, జులై 25:భారత్ 1999లో కార్గిల్ యుద్ధంలో సాధించిన విజయానికి ఈ నెల 26న ఇరవై ఆరో వార్షికోత్సవం. దీనికి గుర్తుగా కేంద్ర యువజన వ్యవహారా లు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 'మై భారత్' (మేరా యువ భారత్) రేపు కార్గిల్‌లోని ద్రాస్‌లో "కార్గిల్ విజయ్ దివస్ పాదయాత్ర"ను నిర్వహించనుంది.

ఈ పాదయాత్రకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖతో పాటు కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ నాయకత్వం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ సంజయ్ సేథ్‌తో పాటు 1,000 మందికి పైగా యువజనులు, మాజీ సైనికులు, సాయుధ దళాల సిబ్బంది, అమరవీరుల కుటుంబాలు, పౌర సమాజ సభ్యులు కూడా పాల్గొంటారు.

ఈ పాదయాత్ర 1.5 కి.మీ. మేర సాగనుంది. ఉదయం 7 గంటలకు ద్రాస్‌లోని హింబాస్ పబ్లిక్ హై స్కూల్ మైదానం నుంచి మొదలయ్యే పాదయాత్ర, భీంబెట్‌లోని ప్రభుత్వ ఉన్నత మాధ్యమిక పాఠశాల మైదానానికి చేరుకోవడంతో ముగుస్తుంది.

పాదయాత్ర తరువాత, కేంద్ర మంత్రి 100 మంది యువ వాలంటీర్లతో కలిసి కార్గిల్ యుద్ధ స్మారక కేంద్రానికి వెళ్లి 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగానికైనా జంకక అమరులైన సైనికులకు పుష్పాంజలి ఘటించడంతో పాటు నివాళి అర్పించనున్నారు.

ఈ సందర్భంగా, 'శక్తి ఉద్ఘోష్ ఫౌండేషన్'కు చెందిన 26 మంది మహిళా బైకర్లను గౌరవ మంత్రి సత్కరించనున్నారు.

ఈ మహిళా బైకర్లు అమర జవాన్లకు నివాళిని అర్పించేందుకు నిర్వహించిన సుదూర మోటర్‌సైకిల్ ర్యాలీని పూర్తి చేసి, యుద్ధ స్మారకానికి చేరుకొంటారు.

"ఏక్ పేడ్ మా కే నామ్" (తల్లి పేరిట ఒక మొక్కను నాటుదాం) కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే పనిని కూడా ఈ పాదయాత్రలో చేపట్టనున్నారు. అంటే దీనిలో దేశభక్తి కర్తవ్యానికి పర్యావరణ చైతన్యాన్ని కూడా జతచేయనున్నారు. దీంతో పాటు, 2047కల్లా వికసిత్ భారత్ గమ్యం వైపు పయనించే క్రమంలో సుస్థిర అభివృద్ధి సాధన పట్ల నిబద్ధతను కూడా చాటిచెప్పనున్నారు.

పాదయాత్ర కంటే ముందు.. వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, 'యువా సంవాద్' (యువజనులు పాల్గొనడానికి వీలుగా చర్చ కార్యక్రమాలు) వంటి వాటిని 'మై భారత్' నిర్వహించి, ఈ కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు ఆ ప్రాంతంలోని యువజనులను, స్థానికులను ప్రోత్సహిస్తూ వచ్చింది. పౌరులలో అవగాహనను పెంచడం, పరాక్రమ గాథలను పండుగ చేసుకోవడం, సాయుధ దళాలతో భావోద్వేగభరిత అనుబంధం బలపడేటట్లు చూడడం ముఖ్యోద్దేశాలుగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా సేవాభావం, త్యాగం, దేశభక్తి వంటి ఆదర్శాల పట్ల 'అమృత తరం' యువతలో, భావి భారత నిర్మాతలలో స్పృహను మరింత పెంచుతున్నారు.

## సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు అంగీకరించిన విపక్షాలు.. అఖిలపక్ష భేటీతో ఆందోళనలకు బ్రేక్



న్యూఢిల్లీ, జులై 25:బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి.

ఆయా అంశాలపై చర్చకు విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పట్టుబడుతున్నాయి. వాయిదా తీర్మానాలపై చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో సభలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. వారి ఆందోళనలతో గత నాలుగు రోజులుగా సభా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. ఉభయసభలు ప్రారంభమైన నిమిషాల్లోనే వాయిదా పడుతున్నాయి. దీంతో సభలో నిరసనలకు బ్రేక్ వేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఇవాళ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు సహకరించాలని ప్రతిపక్ష నాయకులను స్పీకర్ కోరినట్లు తెలిసింది. దీంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష ఎంపీలు చెప్పినట్లు సమాచారం. దీంతో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగనున్నాయని సమాచారం.

జూలై 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో చర్చ

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. భారతీయ సైనిక దళాలు .. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న 9 ఉగ్రస్థావరాలను ఆ ఆపరేషన్ సమయంలో నేలమట్టం చేశారు. అయితే పార్లమెంట్‌లో ఆ అంశంపై చర్చించేందుకు కేంద్రం డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జూలై 28వ తేదీన దీనిపై చర్చ చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందు కోసం లోక్‌సభ, రాజ్యసభలో 16 గంటల పాటు చర్చించేందుకు సమయాన్ని కేటాయించింది.

## ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజు ఘనంగా స్వాగతం

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేవీ పర్యటన లో భాగంగా ప్రధాని శుక్రవారం మాల్దీవుల పర్యటనకు వెళ్లారు. రెండు రోజుల పాటూ (25-26) మాల్దీవ్స్‌లో మోదీ పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం మాలే చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాలే ఎయిర్‌పోర్ట్‌లో వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు వినిపించాయి. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మొయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లారు. ఆ దేశంలో మోదీ పర్యటించడం ఇది మూడోసారి. మొయిజు మాల్దీవులలో అధికారం చేపట్టిన తర్వాత ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన ఇదే కావడం విశేషం.

## రాగల నాలుగు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు..

హైదరాబాద్, జులై 25: వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి.


భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ప్రభుత్వం
సౌజన్యంతో
అమరవాది ఫౌండేషన్
సాహిత్య, సాంస్కృతిక, బాల వికాస సంస్థ, హైదరాబాద్
శ్రీమతి అమరవాది హైమవతీ-డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్ సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : శ్రీమతి శీలా సుభద్రాదేవి
డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్-శ్రీమతి హైమవతి బాల సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : డా. అమ్మిన శ్రీనివాస రాజు
డా. అమరవాది నీరజ - అంజు - బాలల బొమ్మల కథా పుస్తకం
డా. పత్తిపాక మోహన్ - తెలుగు బాల గీతాల హిందీ అనువాదం - హరే భరే గీత్ అను: డా. షేక్ అబ్దుల్ ఘనీ
శ్రీ గరిపెల్లి అశోక్ - గోటీలాట - బాలల కథా సంపుటి
పుస్తకాల ఆవిష్కరణ - బాలల కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం
27 జూన్, 2025 ఆదివారం, మధ్యాహ్నం గం. 2.30 నుండి 4.30 వరకు
సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్ర భారతి, హైదరాబాద్
సభాధ్యక్షులు
డా. పత్తిపాక మోహన్
దక్షిణ ప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ముఖ్య అతిథి
ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం & అఖిల భారత, జా.సా.ప.
జ్యోతి ప్రకాశనం
శ్రీమతి మాడభూషి లలితా దేవి
అధ్యక్షులు, డా. మాడభూషి రంగాచార్య స్మారక సమితి
అమరవాది ఫౌండేషన్ పక్షాన
డా. అమరవాది నీరజ (అధ్యక్షులు) • ఎ. సీతారాం (ఉపాధ్యక్షులు) • చింతకింది మాల్యు (ప్రధాన కార్యదర్శి) • డా. హారిక చెరుకుపల్లి (నిర్వాహక కార్యదర్శి)

# ఆపరేషన్ విజయ్‌తో సత్తా చాటిన భారత సాయుధ దళాలు

**(26 జూలై "కార్గిల్ విజయ్ దివస్" సందర్భంగా)**

1998లో మన దేశంతో పాటు పాకిస్థాన్ కూడా అణ్వస్త్రాలను ప్రయోగించి తమ సత్తా చాటుకొని అణ్వస్త్ర దేశాల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశ సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా ఉద్రిక్తతలు తగ్గించేందుకు రెండు దేశాలు ఫిబ్రవరి 1999లో లాహోర్ డిక్లరేషన్‌లో సంతకాలు చేశాయి. ముందు బుద్ధిమంతుల వలె, వెనుక మోసగాళ్ల వలె నడపకున్న చరిత్ర కలిగిన పాకిస్థాన్ తన నీచ బుద్ధిని తరుచుగా చూపిస్తూనే ఉన్నది. ఇలాంటి దుర్బుద్ధి కలిగిన పాపాల పాకిస్థానీ కుట్రల్లో భాగంగా కశ్మీర్‌లో అలజడి సృష్టించడం, సైన్యం చొరబాట్లు జరపడం, ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి భారత్‌లో హింసాత్మక చర్యలను ప్రేరేపించడం, వాస్తవాధీన రేఖను దాటి వ్యూహాత్మక కీలక భారత భూభాగాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేయడం తరుచుగా కొనసాగుతూనే ఉన్నాయి.

## ఆపరేషన్ విజయ్ మిలిటరీ విజయం:

1999 అక్టోబర్, మే మాసాల్లో లడక్ ప్రాంత కార్గిల్ జిల్లా సరిహద్దుల్లో పాకిస్థానీ సైనికులు వాస్తవాధీన రేఖను 130 – 200 చ కి మీ మేర దాటి భారత భూభాగంలోకి ప్రవేశించి, పర్వత శిఖరాలను, వ్యూహాత్మక మిలిటరీ స్థావరాలను ఆక్రమించారు. ఈ ఆక్రమణలతో కశ్మీర్, లడక్‌ల మధ్య సంబంధాలను అడ్డుకోవాలనే కుట్రలను పన్నింది పాపాల పాకిస్థాన్. 03 మే 1999 రోజున గొర్ల కాపరుల ద్వారా అసలు పాకిస్థాన్ దురాలోచనలను పసిగట్టిన భారత సైనికులు, పరిస్థితుల తీవ్రతలను గమనించి ఉన్నతాధికారులకు చేరవేయడం జరిగింది. పరిస్థితులను లోతుగా అన్వేషించిన భారత రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ విజయ్" పేరుతో రెండు లక్షల సైనిక బలగాలతో కార్గిల్ పరిరక్షణ దిశగా యుద్ధం ప్రకటించింది. యుద్ధానికి అనువైన ఎత్తైన భూభాగాలను ఆక్రమించిన పాక్ సైన్యం, చొరబాటుదారులదే పై చేయిగా ప్రారంభమైన భీకర యుద్ధం రెండు నెలలు, 3 వారాలు, 2 రోజులు కొనసాగింది. ఈ పోరులో పాకిస్థాన్ ఆక్రమించిన భారత భూభాగాలను తిరిగి చేజిక్కించుకొని, 26 జూలై 1999 రోజున భారత్ విజయాన్ని ప్రకటిస్తూ, "టైగర్ హిల్స్"పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి అధికారికంగా యుద్ధం ముగిసినట్లు, పాక్ సైన్యం తలవంచి తోక ముడిచినట్లు ప్రకటించింది.

## ప్రతికూల వాతావరణంలో.. కార్గిల్ పర్వత మంచు శిఖరాల్లో ..:

కార్గిల్ యుద్ధ విజయంలో భారత ఆర్మీతో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ కూడా చేయి అందించడంతో పాకిస్థాన్ సైన్యం తలవంచక తప్పలేదు. భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, ప్రాణాలను సహితం లెక్కించక ముందడుగు వేసిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమర జవాన్లకు నివాళులు అర్పిస్తూ ప్రతి ఏట 26 జూలై రోజున దేశ భక్తి ఉప్పొంగే "కార్గిల్ విజయ్ దివస్"ను ప్రతి భారత పౌరుడు అత్యంత అభిమానం, దేశం పట్ల ప్రేమతో ఘనంగా నిర్వహించుకోవడం సర్వసాధారణం అయ్యింది. కార్గిల్ విజయ్ దివస్ రోజున ఢిల్లీలోకి ఇండియా గేట్ వద్ద అమర జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించడంతో పాటు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటి అయ్యింది. శ్రీనగర్‌కు 205 కిమి దూరంలో ఉన్న కార్గిల్‌లో రక్తం గడ్డకట్టకు పోయే అతిశీతల –45 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతల నడుమ భారత సైన్యం చేసిన యుద్ధం అనన్యసామాన్యం, అనితరసాధ్యం అని చరిత్ర రుజువు చేస్తున్నది.

## కార్గిల్ యుద్ధంలో భారీ ప్రాణనష్టాలు:

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాల పై భాగాన దొంగచాటుగా చేరిన పాక్ సైనికులతో పర్వతాలు ఎక్కుతూ, పాక్ కాల్పులను తప్పించుకుంటూ, భారత సైన్యం చూపిన యుద్ధ నీతి రేపటి మిలటరీ చరిత్రకు పాఠ్యాంశం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ యుద్ధంలో రెండు వైపుల సైనికులు ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. "ఆపరేషన్ సఫేద్ సాగర్" పేరుతో ముందుకు సాగిన కార్గిల్ పోరులో భారత పక్షాన 527 మంది ప్రాణత్యాగం చేయడంతో పాటు 1,363 మంది సైనికులు గాయపడ్డారు. పాకిస్థాన్ పక్షాన 1,200 సైనికులు–చొరబాటుదారులు మరణించగా, 1,000కి పైగా గాయపడ్డారు. నిత్యం చొరబాట్లనా ప్రోత్సహించడం, ఉగ్రవాదులకు శిక్షణలు ఇవ్వడంతో పాటు ఆధునిక ఆయుధాలను అందించడం చేస్తున్న పాకిస్థాన్‌కు గతంతోనే 1947, 1965, 1971 ఇండోపాక్ యుద్ధాల్లోను ఓటమి పరాభవాలు చవి చూపింది. కార్గిల్ యుద్ధంలో భారత వీర అమర జవాన్ 'కెప్టెన్ విక్రమ్ బాత్రా'ను "కార్గిల్ హీరో"గా, హెలికాప్టర్ పైలెట్ 'ఫ్లైట్ లెఫ్టినెంట్ గుంజన్ సక్సేనా'ను "కార్గిల్ గర్ల్"గా వారి వీరత్వాన్ని ప్రస్తుతిస్తున్నది.

## ఆపరేషన్ సింధూర్ – 2025 :

కుక్క తోక వంకరే అన్నట్లుగా ఇటీవల 22 ఏప్రిల్ 2025 రోజున పహెల్గామ్ దుర్ఘటనలో పాక్ ఉగ్రవాదులు 26 మంది అమాయక హిందువులను గుర్తించి కాల్చి చంపడంతో కన్నెర్ర చేసిన భారత్ "ఆపరేషన్ సింధూర్" పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలను బాంబులతో మట్టుబెట్టడం, పాకిస్థాన్ మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడం, పాకిస్థాన్ ఓటమిని అంగీకరించే స్థితికి తీసుకురావడం కూడా చూసాం. నేడు తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందం కొనసాగినా ఏ క్షణమైన పాక్ తోక కదిపితే భారత సైన్యం ధీటుగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. రాబోయే రోజుల్లో పాక్ పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించాల్సిందే, బుద్ధిలేని పాకిస్థాన్‌కు తగిన స్థానం చూపాల్సిందే.

కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల కుటుంబాలకు బాసటగా నిలుద్దాం. కార్గిల్ విజయంలో భాగస్వాములైన జవాన్లను హృదయపూర్వకంగా అక్కున చేర్చుకొని సన్మానించుకుందాం. కార్గిల్ యుద్ధ చరిత్రను నేటి యువతకు వివరిస్తూ, వారిలో భారత్ పట్ల ప్రేమను రగిలిద్దాం. జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్, జై అనుసంధాన్, భారత్ మాతా కీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు వినిపిద్దాం.

– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
09949700037

# మునిపల్లి పోలీసు స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




సంగారెడ్డి జూలై 25(నేటి నిజం ప్రతినిధి) శుక్రవారము నాడు మునిపల్లి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ . ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిశుభ్రత, రికార్డ్డుల మెయింటెనెన్స్ పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డ్లను తనిఖీ చేస్తూ.., లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు.

సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని/ ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు.

ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అధికారులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, 24/7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.

మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నేరాల నివారణకు, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రమాద అంచున ఉన్న చెరువులు, కుంటల వద్దకు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని యస్.హెచ్.ఒ కు సూచనలు చేశారు. ఈ సందర్భనలో స్టేషన్ ఇంచార్జి బక్కన్న ఎ.ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

# ప్రధానమంత్రి కృషి సించాయి యోజన

న్యూఢిల్లీ, జులై 25: నీటి వనరులు, నదీ అభివృద్ధి, గంగా పునరుజీవన విభాగం నివేదిక ప్రకారం ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) 2015–16లో ప్రారంభమైంది. పొలాలకు నీటి వసతిని పెంపొందించడం, హామీ ఇచ్చిన నీటి పారుదల కింద సాగుభూమి విస్తీర్ణాన్ని పెంచడం, సాగునీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సుస్థిరమైన నీటి సంరక్షణ పద్ధతులను పరిచయం చేయడం వంటివి ఈ పథకం లక్ష్యాలు.

యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (ఏఐబీపీ), హర్ ఖేత్ కో పానీ (హెచ్‌కేకేపీ) లాంటి ప్రధాన కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చిన పథకం పీఎంకేఎస్‌వై. హెచ్‌కేకేపీలో నాలుగు ఉప విభాగాలున్నాయి: కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అండ్ వాటర్ మేనేజ్మెంట్ (సీఏడీ అండ్ డబ్ల్యూఎం), సర్ఫేస్ మైనర్ ఇరిగేషన్ (ఎస్ఎంఐ), రిపేర్, రెనోవేషన్, రిస్టోరేషన్ (ఆర్ఆర్ఆర్) ఆఫ్ వాటర్ బాడీస్, గ్రౌండ్ వాటర్ (జీడబ్ల్యూ) డెవలప్మెంట్. హెచ్‌కేకేపీ ఉప విభాగమైన సీఏడీ అండ్ డబ్ల్యూఎంను ఏఐబీపీతో కలిసి పారీ–పసు అమలు చేస్తోంది.

2021–22 నుంచి 2025–26 కాలానికి పీఎంకేఎస్‌వై అమలుకు భారత ప్రభుత్వం 2021 డిసెంబర్లో ఆమోద ముద్ర వేసింది. అయినప్పటికీ, ముందుగానే నిర్దేశించిన పనుల నిమిత్తం పీఎంకేఎస్‌వై–హెచ్‌కేకేపీ కింద ఉన్న భూగర్భ జలాల విభాగానికి 2021–22 వరకు తాత్కాలిక అనుమతి ఇచ్చారు.. అనంతరం కొనసాగుతున్న పనులను కూడా పొడిగించారు.

దీనికి అదనంగా పీఎంకేఎస్‌వై రెండు విభాగాలను కలిగి ఉంది. వీటిని ఇతర మంత్రిత్వ శాఖలు అమలు చేస్తాయి. పీఎంకేఎస్‌వైకు చెందిన వాటర్‌షెడ్ డెవలప్మెంట్ కాంపొనెంట్ (డబ్ల్యూడీసీ)ను భూరికార్డుల నిర్వహణ విభాగం అమలు చేస్తోంది. వ్యవసాయం, రైతు సంక్షేమ విభాగం పర్ డ్రాప్ మోర్ క్రాప్ (పీడీఎంసీ) విభాగాన్ని అమలు చేస్తుంది. ఇది 2015లో పీఎంకేఎస్‌వై ప్రారంభమైన నాటి నుంచి 2021 వరకు ఈ పథకంలో భాగంగా ఉంది. అనంతరం రాష్ట్రీయ కృషి వికాస యోజనలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమ విభాగం దీన్ని అమలు చేస్తోంది.

నీటి పారుదల ప్రాజెక్టుల అమలులో ప్రధాన సమస్యల్లో భూ సమీకరణ ఒకటి. భూగర్భ పైపులైన్ల ద్వారా దాదాపు 55,290 కి.మీ. మేర పంపిణీ వ్యవస్థ నిర్మాణం చేపట్టడం ద్వారా సుమారుగా 76,594 హెక్టార్ల భూసమీకరణ అవసరం లేకపోయింది. పీఎంకేఎస్‌వై ప్రాజెక్టుల్లో భాగమైన కొన్ని ఎస్‌సీఏడీఏ ఆధారిత నీటి పంపిణీ, సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థలు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించాయి. వాస్తవ సమయంలో ఈ ప్రాజెక్టుల భౌతిక, ఆర్థిక పురోగతిని, సమస్యలను నిర్వహణా సమాచార వ్యవస్థ తోడ్పాటుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డు పర్యవేక్షిస్తుంది. అలాగే పీడీఎంసీ ద్వారా సూక్ష్మ నీటి పారుదల వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ (పీఎంజీ) పోర్టల్ ద్వారా ప్రాజెక్టుల పరిధిలోని సమస్యలను పర్యవేక్షిస్తారు. అలాగే ప్రాజెక్టులను తర్వగా పూర్తి చేసేందుకు అవసరమైన భూసమీకరణ, చట్టబద్ధమైన అనుమతులు తదితర సమస్యలు, అడ్డంకులను క్రమం తప్పకుండా చర్చించి, పరిష్కరిస్తారు.

లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారాన్ని జల శక్తి సహాయ మంత్రి శ్రీ వీ సోమన్న లిఖితపూర్వకంగా అందించారు.

## పార్లమెంట్‌లో ప్రశ్న: అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం

న్యూఢిల్లీ, జులై 25:అంతరిక్ష రంగ తయారీ సముదాయాన్ని ఏర్పాటు చేయటంపై ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలను ఇన్–స్పేస్ సంప్రదించింది. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన అంతరిక్ష తయారీ సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాంకేతిక సాయాన్ని ఇన్–స్పేస్ అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అంతరిక్ష రంగం విషయంలో రాష్ట్ర స్థాయి విధానాన్ని ప్రకటించింది.

అంతరిక్ష రంగంలో ప్రభుత్వేతర సంస్థలు కార్యకలాపాలను ప్రారంభించేందుకు మార్గదర్శకత్వం, సాంకేతికత బదిలీ, నిధులను సమకూర్చు కోవటంలో ఇన్–స్పేస్ సహాయం చేస్తోంది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం అంతరిక్ష రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన మొత్తం 11 ప్రభుత్వేతర సంస్థలు ఇన్–స్పేస్ వద్ద నమోదయ్యాయి. ఇందులో 9 అంకురాలే. కార్యకలాపాల నిర్వహణ, సీడ్ ఫండ్, కావాల్సిన అనుమతులు పొందటానికి సంబంధించి ఈ 11 ఎన్‌జీఈలలో ఒకటి మాత్రమే ఇన్–స్పేస్ సహాయాన్ని అందుకుంది.

అంతరిక్ష రంగ ఇంజనీరింగ్ సామర్థ్యాలను, పారిశ్రామిక నైపుణ్యాన్ని మెరుగుపరచేందుకు విద్యకు సంబంధించి ఈ కింది కార్యక్రమాలను చేపట్టింది:

అంతరిక్ష రంగంలో పరిశ్రమలతో పాటు విద్యాసంస్థల నైపుణ్యాలను పెంపొందించేందుకు అంతరిక్ష రంగంలోని అన్ని అంశాలతో కూడిన పాఠ్య ప్రణాళిక కలిగిన 10 స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి కోర్సులను నిర్వహించింది.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలన్నీ అంతరిక్ష రంగ సాంకేతిక విద్యను అందించేందుకు కావాల్సిన సహాయం చేసేందుకు, భారత్‌లో అంతరిక్ష సాంకేతిక విద్యను ప్రోత్సహించేందుకు జాతీయ కమిటీని ఏర్పాటు చేశారు.

అంతరిక్ష సాంకేతికలో బీటెక్ మైనర్ డిగ్రీకి సంబంధించి పాఠ్యాంశాలను తయారు చేశారు. దీనిని ఏఐసీటీఈ ఆమోదించింది.

# ఝరా సంఘం మండలంలోని బర్దిపూర్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన...




సంగారెడ్డి జూలై 25(నేటి నిజం ప్రతినిధి)శుక్రవారం ఝరా సంఘం మండలం , బర్దిపూర్ గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాలల ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలలో చేర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు .విద్యార్థుల పఠన సామర్థ్యం పెంపొందించాలని ఆదేశించారు . ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిగదులు, ఉపాధ్యాయుల హాజరుపట్టిక ,విద్యార్థుల హాజరు, వంటి అంశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. తరగతి గది లను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు .విద్యార్థుల అభ్యస విధానాన్ని పరిశీలించారు .విద్యార్థులందరికి యూనిఫారమ్స్ ,పాఠ్యపుస్తకాలు అందరికి అందాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అలాగే ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , జహీరాబాద్ ఆర్ డి ఓ రామ్ రెడ్డి , సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటిని నిల్వ లేకుండా పరిసరాలను శుభ్రం చేసుకోవాలి.. రామగుండం డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి

హైదరాబాద్, జులై 25: పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి సూచించారు. నగరంలోని పలు డివిజన్లలో డ్రైడే ఫ్రైడే నిర్వహించి గోలాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలలో నిల్వ ఉన్న నీటిని శుక్రవారం తొలగించారు. వెంకట్రావుపల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన స్థానికులతో మాట్లాడారు. నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు.

దోమ కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లె దవాఖాన సందర్శించి జ్వర పీడితుల వివరాలు సేకరించారు. జ్వర పీడితులు ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి నసూచించారు. అలాగే పలు డివిజన్లలో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయించి ఫాగింగ్ చేశారు. టెలాండ్ ప్రాంతాల్లో తాగునీటికి క్లోరిన్ పరీక్షలు చేశారు. స్థానిక బస్టాండ్ ఏరియా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కిరణ్, మెప్మా సీడీ ఊర్మిళ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, వార్డు అధికారులు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం.. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**–అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ**




జగిత్యాల, జులై 25:శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం అర్ధ రాత్రి ఒంటి గంట సమయంలో జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని, రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరించి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోందన్నారు.

అలాగే, అనుమానాస్పద, అక్రమ కార్యకలాపా లను అడ్డుకునే ఉద్దేశంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ కు పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచేమని, ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.




# ఎస్తోనియాతో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..



హైదరాబాద్, జులై 25: ఇ-గవర్నెన్స్ , హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్‌ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్ , కమ్యూనికేషన్ టెక్నాలజి కృత్రిమ మేధ , రోబోటిక్స్ ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు.

వాణిజ్యం, ఏఐ సాంకేతికతలో కూడా కలిసి పనిచేయాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు. ప్రజా సేవల విభాగాలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇ-గవర్నెన్స్ కీలకమని ఆయన తెలిపారు. 'ఇందులో ఎస్తోనియా తోడ్పాటును కోరుతున్నాం. సైబర్ సెక్యూరిటీలో కూడా పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణాలో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో హైదరాబాద్ లో తయారైన డ్రోన్లు తమ శత్రుదేశానికి భారీ నష్టం కలిగించాయన్నారు. భవిష్యత్ యుద్ధాలు డ్రోన్లు, సైబర్ దాడులతోనే జరుగుతాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తిలో ముందున్నామన్నారు.

ఈ రంగాల్లో కూడా కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ చేసిన అభ్యర్థనకు శ్రీధర్ బాబు స్పందించారు. తమ ప్రభుత్వ అధికారుల బృందం వస్తుందని, విద్య, ఇ గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్ లో పరస్పరం సహకరించుకునే విషయంపై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీ సేవ) కార్పోరేషన్ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి - మొగిలయ్య

నల్గొండ, జులై 25:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య అన్నారు. శుక్రవారం కట్టంగూర్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

పార్టీ మండలాధ్యక్షుడు నీలం నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రూపాని లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, జిల్లా నాయకులు పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లు, ఓరుగంటి హరిబాబు, కోమటి భాస్కర్, పాదూరి వెంకట్ రెడ్డి, ముదుసు భిక్షపతి, గున్నాల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బసవోజు వినోద్, బత్తిని నాగరాజు, ఐతగోని శివ పాల్గొన్నారు.

# భారత్, బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ)

న్యూఢిల్లీ, జులై 25:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో, భారత్, బ్రిటన్ దేశాలు ఈ రోజు సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ) పై సంతకాలు చేసి, రెండు దేశాల ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఒక కీలక అడుగు వేశాయి. భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్, బ్రిటన్ వ్యాపార, వాణిజ్య శాఖ మంత్రి, శ్రీ జోనాథన్ రేనాల్డ్స్ ఇరు దేశాల ప్రధానమంత్రుల సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకం చేశారు.

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) భారతదేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామి కావడం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది ఆర్థిక సమగ్రతను బలోపేతం చేయడంలో భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలో వరుసగా నాలుగో, ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా, భారత్, బ్రిటన్ దేశాల ద్వైపాక్షిక సంబంధాలు అంతర్జాతీయంగా ఆర్థిక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. 2025 మే 6న విజయవంతంగా జరిగిన చర్చల ఫలితంగా రెండు దేశాల మధ్య ఈరోజు ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 56 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనిని 2030 నాటికి రెట్టింపు చేయాలనేది ఉమ్మడి లక్ష్యం.

సీఈటీఏ ఒప్పందం భారతదేశం నుంచి బ్రిటన్ కు జరిగే ఎగుమతులలో 99% వరకు సుంకం లేని లభ్యతను కల్పిస్తుంది, ఇది దాదాపు మొత్తం వాణిజ్య విలువను కవర్ చేస్తుంది. ఇది వస్త్రాలు, సముద్ర ఉత్పత్తులు, తోలు, పాదరక్షలు, క్రీడా వస్తువులు, బొమ్మలు, రత్నాలు, ఆభరణాలు వంటి కార్మిక ఆధారిత పరిశ్రమలకు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఆటో విడిభాగాలు, సేంద్రీయ రసాయనాలు వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలకు కొత్త అవకాశాలను తెరవనుంది.

భారత ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారంగా ఉన్న సేవల రంగానికి ఈ ఒప్పందం ద్వారా విస్తృత ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ ఒప్పందం ద్వారా ఐటీ, ఐటీ ఆధారిత సర్వీసులు, ఆర్థిక, న్యాయ సేవలు, వృత్తిపరమైన, విద్యారంగ సేవలు, డిజిటల్ ట్రేడ్ వంటి రంగాలకు మరింత మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. బ్రిటన్ లో వివిధ సేవల రంగాల్లో భారత కంపెనీల ద్వారా నియమితులయ్యే నిపుణులు, అలాగే కాంట్రాక్ట్ ఆధారంగా పనిచేసే ఆర్కిటెక్ట్లు, ఇంజినీర్లు, షెఫ్స్, యోగా టీచర్లు, సంగీతకారులు వంటి నిపుణులకు ఈ ఒప్పందం ద్వారా లాభపడతారు. వీరికి వీసా ప్రక్రియలను, ప్రవేశ మార్గాలను సరళతరం చేస్తారు. తద్వారా బ్రిటన్ లో భారతీయ ప్రతిభకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి.

ఈ చారిత్రక ఒప్పందాన్ని సాధించడంలో కీలకమైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, అచంచలమైన నిబద్ధతకు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

"ఈ సీఈటీఏ ఒప్పందం రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య సంబంధాల్లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది ప్రతిష్ఠాత్మకమైన, సమతుల్యమైన వ్యవస్థ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ ఒప్పందం 99% భారతీయ ఎగుమతులకు సుంకాలను తొలగిస్తుంది. ఇది దాదాపు 100% వాణిజ్య విలువను అందిస్తుంది. ఇందులో శ్రమాధారిత రంగాలు ముఖ్యమైనవి. ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి బలం చేకూరుస్తాయి. ఇది 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసే మౌలికమైన దిశను అందిస్తుంది. ఈ ఒప్పందంలో వస్తువులు, సేవల రంగాల్లో ఆత్మవిశ్వాసంతో కూడిన కట్టుబాట్లు ఉన్నాయి. ఇవి అనేక రంగాలకు వర్తిస్తాయి. అంతేకాకుండా, కాంట్రాక్ట్ సేవలందించే వారు, వ్యాపార సందర్శకులు, స్వతంత్ర నిపుణులకు ప్రవేశాన్ని సులభతరం చేసి, భారతీయ నిపుణుల చలన సౌలభ్యాన్ని పెంచుతుంది. వినూత్నమైన డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్ ద్వారా భారతీయ కార్మికులు, వారి యజమానులు మూడు సంవత్సరాల పాటు బ్రిటన్ సోషల్ సెక్యూరిటీకి ఎలాంటి చెల్లింపుల్నీ చేయాల్సిన పని ఉండదు. ఇది భారతీయ కంపెనీల పోటీతత్వాన్ని పెంచుతూ, ఉద్యోగుల ఆదాయాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సమగ్ర అభివృద్ధికి ప్రేరణగా పనిచేస్తుంది. ఇది రైతులు, కళాకారులు, కార్మికులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు లాభాలు అందిస్తూ, భారతదేశ ప్రధాన ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా మన ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది" అని శ్రీ గోయల్ అన్నారు.

భారతదేశం డబుల్ కాంట్రిబ్యూషన్ కన్వెన్షన్‌పై కూడా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, భారతీయ నిపుణులు వారి యజమానులు బ్రిటన్ లో మూడు సంవత్సరాల పాటు సోషల్ సెక్యూరిటీ చెల్లింపుల నుంచి మినహాయింపును పొందుతారు. ఇది భారతీయ ప్రతిభ వ్యయ పోటీతత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

వాణిజ్యాన్ని మరింత నమ్మిళితంగా మార్చేలా ఈ ఒప్పందాన్ని రూపొందించారు. మహిళా, యువ పారిశ్రామికవేత్తలు, రైతులు, మత్స్యకారులు, స్టార్టప్‌లు ఎంఎస్ఎంఈలు ఆవిష్కరణను ప్రోత్సహించే, సుస్థిర ఆచరణలకు మద్దతిచ్చే, సుంకాలతో సంబంధం లేని అడ్డంకులను తగ్గించే నిబంధనల ద్వారా అంతర్జాతీయ విలువ వ్యవస్థలతో అనుసంధానం కానున్నారు.

సీఈటీఏ ఒప్పందం వల్ల రాబోయే సంవత్సరాలలో వాణిజ్య స్థాయి గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. దీని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతూ, ఎగుమతులు విస్తరిస్తూ, భారత్, బ్రిటన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

# సింగరేణి ఈడీ వెంకన్న జాదవ్‌తో గోళ్ల రమేశ్ మర్యాదపూర్వక భేటీ

ఖమ్మం, జులై 25: సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) గా ఇటీవల నియమితులైన వెంకన్న జాదవ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేశ్, ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకె అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. సింగరేణి గిరిజన ఉద్యోగులకు అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో సహాయ సహకారాలు అవసరం అని వెంకన్న జాదవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సింగరేణిలో వెంకన్న జాదవ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా కూడా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సింగరేణి సీఎండీ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకన్న జాదవ్ స్పందిస్తూ.. తాను సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి : ఎంజీయూ వీసీ



నల్గొండ, జులై 25: మహాత్మాగాంధీ యూనివర్సిటీతో పాటు అనుబంధంగా ఉన్న కళాశాలలోని విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ 2025 -2026 విద్యా సంవత్సరం క్రీడా ప్రణాళిక ఆమోదం- సమీక్ష సమావేశం శుక్రవారం వర్సిటీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. సమావేశానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసినట్లు, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు.

సమావేశంలో అంతర కళాశాల క్రీడా పోటీల నిర్వహణ, క్రీడాంశాల ఆమోదం, కోచింగ్ క్యాంపుల నిర్వహణ, కొత్త క్రీడాంశాలను ప్రవేశపెట్టడం, అంతర్ కళాశాలలు, అంతర విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో విద్యార్థుల ఎంపికలు, కోచింగ్ క్యాంపుల నిర్వహణకు బడ్జెట్ ఆమోదం, కోచింగ్ క్యాంపులకు అభ్యర్థుల ఎంపిక విధానాల రూపకల్పన వంటి అంశాలపై చర్చించి ఒక్కొక్కటిగా ఆమోదించారు. గతంలో నిర్వహించిన 35 క్రీడాంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఈ దఫా నైపుణ్యాలు గల విద్యార్థులను ఎంపిక చేయాలని సూచించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ హరీశ్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలు విధిగా క్రీడా సదుపాయాలను కల్పించాలన్నారు. 22 ఆగస్టు, 2025 నుండి మొదలయ్యే అంతర కళాశాల క్రీడా పోటీలు నవంబర్ 22, 2025 వరకు వివిధ అంశాలలో నిర్వహిసామని తెలిపారు.

ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ రాజేశ్ కుమార్, స్పోర్ట్స్ బోర్డ్ కో ఆర్డినేటర్ శివ శంకర్, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్.మురళి, స్పోర్ట్స్ బోర్డ్ సభ్యులు డా.శ్రీదేవి, డా.కె ప్రేమ్‌సాగర్, డా.మిర్యాల రమేశ్, ఫ్రాన్సిస్ వివిధ కళాశాల పీడీలు పాల్గొన్నారు.

# కోదాడలో శ్రావణమాస తొలి రోజు వేడుకలు



నల్గొండ, జులై 25: శ్రావణ మాసం తొలి రోజు సందర్భంగా కోదాడలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని ఆధ్వర్యంలో మహిళలు శ్రీ పోతులూరి గోవిందమాంబ, సరస్వతి దేవి, శివపార్వతులకు ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాలను దేవాలయ ప్రాంగణం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు ఊరేగించారు. అనంతరం దేవాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శ్రావణమాసం తొలిరోజు అమ్మవారికి పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

పట్టణ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, పాడిపంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా వర్ధిల్లాలని కోరారు. అనంతరం దేవాలయ చైర్మన్ జూకూరి అంజయ్య ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, బ్యాటరీ చారి, పి.మాధవి, స్వాతి, ఎం.లక్ష్మి, శిరీష, జూకూరి విజయ, ఉదయలక్ష్మి, ఓరుగంటి కృష్ణమూర్తి, బి ఎల్ ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ స్ఫూర్తిని చాటుతూ అమెరికాలో కొత్త చాప్టర్లు ప్రారంభించిన జీటీఏ



న్యూఢిల్లీ, జులై 25: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను 43 దేశాల్లో ఘనంగా చాటుతున్న గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (ఉం) మరో కీలక ముందడుగు వేసింది. అమెరికాలోని న్యూజెర్సీ, న్యూయార్క్ రాష్ట్రాల్లో జీటీఏ చాప్టర్లను అంగరంగ వైభవంగా ప్రారంభించింది. జూలై నెలలో న్యూజెర్సీలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్సిప్పనీ మేయర్ జేమ్స్ ఆర్ బార్బెరియో ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. జీటీఏ ఫౌండర్స్ అలుమల మల్లారెడ్డి (ఇండియా ఛైర్మన్), విశ్వేశ్వర్ రెడ్డి (అమెరికా ఛైర్మన్) అతిథులను ఆత్మీయంగా సత్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో ఆహ్లాదంగా సాగిన ఈవెంట్‌లో కపిడి శ్రీనివాస్ రెడ్డి జీటీఏ న్యూజెర్సీ, న్యూయార్క్ చాప్టర్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జీటీఏలో భాగమవడం ఒక గౌరవం. అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జీటీఏ కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

ఈ లాంచింగ్ ప్రోగ్రాంలో ప్రముఖులు టీటీఏ అమెరికా ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది, యూఎస్ జీటీఏ ప్రెసిడెంట్ బాపు రెడ్డి, చార్లెస్ చాప్టర్ డైరెక్టర్ మన్మోహన్, న్యూజెర్సీ ఐకా ప్రతినిధులు మహేందర్ రెడ్డి ముసుగు, పృథ్వీ రెడ్డి, వాషింగ్టన్ డీసీ ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీటీఏ ఫౌండర్, ఇండియా ఛైర్మన్ అలుమల మల్లారెడ్డి మాట్లాడుతూ.. "జీటీఏ మూడేళ్ల క్రితం ప్రారంభమై అప్పుడే 43 దేశాలకు విస్తరించింది. డిసెంబర్‌లో విశ్వేశ్వర్ రెడ్డితో పాటు మా టీం అందరి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కన్వెన్షన్ ప్లాన్ చేస్తున్నాం. ప్రతి ఒక్క తెలంగాణ ఎన్నారై తమ సొంత గ్రామానికి కనెక్ట్ చేసే విధంగా జీటీఏ సంస్థ ప్రయత్నిస్తుంది. సొంత గ్రామానికి, ప్రాంతానికి బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజకీయలను సైతం మార్చే శక్తిగా మారాలి. మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎన్నారైల పిల్లలు కూడా పాటించడం, సొంత గ్రామానికి నాయకులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం, మన యువతకు మద్దతుగా నిలవడం వంట కార్యక్రమాలు వంటివి చేపడతాం." అని తెలిపారు.

జీటీఏ ఫౌండర్, అమెరికా ఛైర్మన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ ఎన్నారైలందరిని ఒకే వేదికపైకి తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ ప్రారంభించాం. మూడేళ్లలోనే జీటీఏ 43 దేశాలకు విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ సమాజాన్ని విద్య, వైద్యం, ఉపాధి, సాంస్కృతిక రంగాల్లో ఒక చోటికి తీసుకు వస్తోంది జీటీఏ.." అని చెప్పారు.

టీటీఏ అమెరికా అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. "జీటీఏతో కలిసి పనిచేయడం గర్వంగా ఉంది. డిసెంబర్ 10న అమెరికాలో, డిసెంబర్ 25న హైదరాబాద్‌లో టీటీఏ దశాబ్దోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. అలాగే వచ్చే జూలైలో చార్లెస్‌లో జీటీఏ కన్వెన్షన్ ఉంటుందని, అందరూ పాల్గొనాలని కోరుకుంటున్నాం" అన్నారు.

జీటీఏ కో ఫౌండర్ శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, "న్యూజెర్సీ, న్యూయార్క్ చాప్టర్ల ప్రారంభం ఒక మంచి మైలురాయిగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నారైలకు ఒక సమర్థవంతమైన వేదికగా జీటీఏ నిలుస్తోంది. సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం" అన్నారు.

జీటీఏ: ఒక ఉద్యమం - ఒక వ్యవస్థ

జీటీఏ ప్రారంభమైన మూడేళ్లలోనే 43కి పైగా దేశాల్లో విస్తరించింది. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, సాంస్కృతిక అభివృద్ధి, తెలంగాణ గ్రామీణ అభివృద్ధి వంటి అనేక రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ పౌరుడి గొంతును ప్రపంచమంతా వినిపించాలనే సంకల్పంతో జీటీఏ ఫౌండర్స్ విశ్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. "జీటీఏ పేరు కాదు ? ఇది ఒక సామాజిక శక్తి, ఒక సేవా వ్యవస్థ" అని నిర్వాహకులు గర్వంగా చెబుతున్నారు. ప్రపంచంలోని అన్ని రాష్ట్రాలలోనూ జీటీఏ కార్యకలాపాలు విస్తరించడం లక్ష్యంగా జీటీఏ బృందం ముందుకు సాగుతోంది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మల్లం మహేశ్

నల్గొండ, జులై 24:యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే నినాదంతో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం కట్టంగూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండి, డ్రగ్స్ ను నివారించేందుకు కృషి చేయాలన్నారు.


మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చేపట్టిన సైకిల్ యాత్ర ఆగస్టు 2 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముసుకు సుధాకర్, శ్రీకర్, గుండు నరేశ్, కట్ల లింగస్వామి, మహేశ్, వంగూరు చంద్రశేఖర్, సులోచన, సామాజిక కార్యకర్త చెరుకు శ్రీను, జాల అంజనేయులు, గోపి పాల్గొన్నారు.

# 28న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి -పోలె సత్యనారాయణ

నల్గొండ, జులై 25: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు, వేతనాల కోసం ఈ నెల 28న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక, కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు, వేతనాలు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్ ను పూర్తిగా ప్రభుత్వమే ఉచితంగా ప్రతి పాఠశాలకు అందించాలని, కొత్త మెనుకి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నీరుడు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకులు గంగుల దమయంతి, రెడ్డిమల్ల అలివేలు, సిరిగమల్ల మల్లమ్మ, పెరుమళ్ల ప్రమీల పాల్గొన్నారు.

# వృద్ధురాలి పట్ల అమానుషం.. రాత్రివేళ రోడ్డు పక్కన పడేయడంతో మృతి



లక్నో, జులై 25: వృద్ధురాలి పట్ల కుటుంబ సభ్యులు అమానుషంగా ప్రవర్తించారు. అర్ధరాత్రి వేళ ఆటోలో తీసుకెళ్లి ఒకచోట రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. వృద్ధురాలిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆమెను హాస్పిటల్‌కు తరలించగా మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఈ సంఘటన జరిగింది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు మహిళలు 80 ఏళ్లు పైబడిన వృద్ధురాలిని ఆటోలో తరలించారు. ఆటో డ్రైవర్ సహాయంతో కిషన్ దాస్‌పూర్ ప్రాంతంలోని రోడ్డు పక్కన ఆమెను పడేశారు. వృద్ధురాలిపై దుప్పటి కప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కాగా, తెల్లవారుజామున కొందరు వ్యక్తులు ఆ వృద్ధురాలిని గమనించారు. ఆమెను వివరాలు అడిగారు. ఏమీ చెప్పలేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ వృద్ధురాలిని మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ మరణించింది.

మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఆటోలో వచ్చిన ఇద్దరు మహిళలు ఆ వృద్ధురాలిని రోడ్డు పక్కన పడేసినట్లు గమనించారు. దీంతో చనిపోయిన ఆ వృద్ధురాలు ఎవరు, ఆమె కుటుంబ సభ్యులు ఎవరు అన్నది దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న వృద్ధురాలిని దారుణంగా రోడ్డు పక్కన పడేసిన ఆమె కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సోషల్ మీడియాలో ప్రియురాలిని ఫాలో అవుతున్నందుకు.. ఫ్రెండ్‌ను హత్య చేసిన వ్యక్తి

లక్నో, జులై 25:ప్రియురాలిని సోషల్ మీడియాలో ఫాలో అవుతున్న ఫ్రెండ్ పట్ల ఒక వ్యక్తి ఆగ్రహించాడు. మరో ఇద్దరి సహాయంతో అతడ్ని రప్పించాడు. కత్తితో పొడిచి హత్య చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ ప్రాంతానికి చెందిన వసీం, ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల రెహాన్ స్నేహితులు. అయితే వసీం గర్ల్‌ఫ్రెండ్‌కు రెహాన్ ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అవుతున్నాడు.

కాగా, ఇది తెలుసుకున్న వసీం తన ఫ్రెండ్ రెహాన్‌పై ఆగ్రహించాడు. వాగ్వాదం తర్వాత అతడ్ని చంపేందుకు కుట్ర పన్నాడు. స్నేహితులైన సాహిల్, రాహిల్‌కు ఫోన్ చేశాడు. రెహాన్ హత్యకు సహకరిస్తే వారికి మందు పార్టీ ఇస్తానని హామీ ఇచ్చాడు. జూలై 21న రాత్రివేళ వారిద్దరూ కలిసి ఘజియాబాద్‌లోని లోనీ ప్రాంతానికి రెహాన్‌ను రప్పించారు. అక్కడ చిరు తిండి తినిపించారు. ఆ తర్వాత ఎలైచిపూర్ గ్రామానికి అతడ్ని తీసుకెళ్లారు. మరోవైపు అక్కడ వేచి ఉన్న వసీంను వారు కలిశారు. రెహాన్ చేతులను సాహిల్ పట్టుకోగా వసీం కత్తితో పొడిచి చంపాడు. ఆ తర్వాత ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ

## -ఎంఈవోలు సదానందం, బన్నాజీలకు ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటి నిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందం,

గతంలో మండల విద్యాధికారిగా సేవలు అందించిన బన్నాజీలని ఘనంగా సన్మానంచారు.

రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్ ని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజారత్నం, శ్రీకాంత్ రావు, సదానందం, ఉపాధ్యాయులు పులి రాంగోపాల్ గౌడ్, వికృతి లక్ష్మీనారాయణ గౌడ్, వివిధ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయవాడలో భారీ వర్షాలు..

## ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు మూసివేత

విజయవాడ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); :ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. విజయవాడలో భారీ వర్షాల నేపథ్యంలో ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు.

రోడ్డు మీద ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున భద్రతా పరంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. భక్తుల వాహనాలను కనకదుర్గ నగర్ వైపు మళ్లిస్తున్నారు. ఈ మేరకు భక్తులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు

# కృష్ణవేణి విద్యార్థులకు కంటి పరీక్షలు



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సరస్వతి బ్లాక్ లో పిల్లలకు కంటి పరీక్షలు ఉచితముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ అనిల్, డాక్టర్ ప్రదీప్ పాల్గొని, కంటి చూపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను , మంచి కంటిచూపు కొరకు వారు ఏ విధమైన ఆహారమును తీసుకోవాలో చాలా చక్కగా పిల్లలకు వివరించారు. పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ ఈ కార్యక్రమంను సరస్వతి బ్లాక్ నందు నిర్వహించడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క ప్రశ్నలకు సరియైన సమాధానంలను రాబట్టుకున్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ప్రిన్సిపల్ సంతోషం వ్యక్తం చేశారు.

# మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కుడుదుల వెంకన్న

కరీంనగర్, జులై 25: మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కుడుదుల వెంకన్నను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుడుదుల వెంకన్న ఎంపీటీసీగా పని చేసిన అనుభవంతో పాటు సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు.

ఈ నేపథ్యంలో కుడుదుల వెంకన్న ఏఎంసీ చైర్మన్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అదే విధంగా వైస్ చైర్మన్‌గా ముస్కుల ప్రశాంత్‌రెడ్డి, డైరెక్టర్లుగా మంథని సదానందం, కన్నబోయిన ఓదెలు, ఎండీ అంకూస్, రేగళ్ల రామ్మోహన్‌రావు, ఊదరి శంకర్, గడ్డం పోచయ్య, ఆజ్మీరా చందునాయక్, పన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నర్సింగారావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్‌లింగంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరితో పాటు మల్హర్ పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ ఏడీ, మంథని మున్సిపాలిటీ ప్రత్యేకాధికారులు సైతం డైరెక్టర్లుగా కొనసాగనున్నారు.

# భారతదేశపు ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలు

## -ఓబీసీలకు అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని లోక్‌సభలో రాహుల్ గాంధీ ఆవేదన

న్యూ డిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారతదేశపు ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి ఓబీసీలకు అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'బాగిదారి న్యాయ మహా సమ్మేళనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ఆర్ఎస్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని అన్నారు. 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం తాను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోందని పశ్చాత్తాపం వెలిబుచ్చారు. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నానని, సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని వ్యాఖ్యానించారు.అందుకోసం చరిత్ర తెలుసుకోవాలని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. తెలుసుకోవడానికి ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయని ఆరోపించారు. ఓబీసీలు వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది?' అని ఆయన ప్రశ్నించారు.కులగణన కూడా ఎప్పుడో చేయాల్సిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తాము తప్పకుండా కులగణన పూర్తిచేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్‌గాంధీ స్పందించారు. అభివృద్ధిలో విద్యే ప్రధానమని, ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపవుతాయని చెప్పారు. బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమేనని, దాంతోపాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలని అన్నారు.

# ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్న 'పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎం-వీబీఆర్‌వై)'

న్యూఢిల్లీ, జులై 25కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ) పథకం "పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎం-వీబీఆర్‌వై) పేరుతో 2025, ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుంది. వికసిత్ భారత్ మొత్తం లక్ష్యాలకు అనుగుణంగా ఈ పథకం పేరు ఉంది. అలాగే దేశంలో సమ్మిళిత, సుస్థిర ఉద్యోగావకాశాలు కల్పించాలనే ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

మొదట, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పీఎంవీబీఆర్‌వై పథకాన్ని ఆమోదించారు. దీని అంచనా వ్యయం రూ. 99,446 కోట్లు. రెండేళ్ల కాలవ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలను కల్పించడమే ఈ పథకం లక్ష్యం. వీటిలో 1.92 కోట్ల మంది లబ్ధిదారులు తొలిసారిగా ఉద్యోగంలో చేరతారు.

2025 ఆగస్టు 1 నుంచి 2027 జులై 31 మధ్య కాలంలో సృష్టించిన ఉద్యోగాలకు ఈ పథకం ప్రయోజనాలు వర్తిస్తాయి.

నూతన ఉద్యోగాలను కల్పించేందుకు యజమానులకు ఈ పథకం ప్రోత్సాహకాలు అందిస్తుంది.

తయారీ రంగంపై ప్రధాన దృష్టి సారిస్తూ.. మిగిలిన రంగాల్లో సైతం కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రయోజనాలు అందించడమే దీని లక్ష్యం. ఉద్యోగ ఆధారిత అభివృద్ధి ద్వారా ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయాలనే భారత వ్యూహంలో ఇది కీలకమైన భాగం.

ఈ పథకంలో రెండు భాగాలుంటాయి. తొలిసారి ఉద్యోగం సాధించిన వారిపై పార్ట్ ఎ, యజమానులపై పార్ట్ బి దృష్టి సారిస్తాయి.

తొలిసారి ఉద్యోగంలో చేరి ఈపీఎఫ్‌వోలో నమోదైనవారిని ఈ పార్ట్ ఎ లక్ష్యంగా చేసుకుంటుంది. రూ. 15,000 వరకు ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని రెండు వాయిదాల్లో అందిస్తుంది. రూ. లక్ష వరకు వేతనం పొందే ఉద్యోగులు దీనికి అర్హులు.

# డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో మానవ రహిత ఏరియల్ వెహికిల్ నుంచి లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించే క్షిపణి -వీ3 ప్రయోగ పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ, జులై 25:భారత రక్షణ సత్తాకు ఒక ప్రధాన అండ దొరికింది... మానవ రహిత వాయుమార్గ వాహనం నుంచి ప్రయోగించిన, లక్ష్యాన్ని కచ్చితంగా గురిచూసి మరీ ఛేదించే క్షిపణి (అన్‌మాన్డ్ ఏరియల్ వెహికిల్ లాంచ్‌డ్ ప్రిసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3ని రక్షణ పరిశోధన-అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్) నుంచి ప్రయోగించింది. ఈ ప్రయోగ పరీక్ష విజయవంతమైంది. డీఆర్‌డీఓ ఇదివరకు అభివృద్ధిచేసి, అందించిన యూఎల్‌పీజీఎం-వీ2 క్షిపణికి కొన్ని మరింత మెరుగైన మార్పుచేర్పులు చేసి మరీ ఈ తాజా క్షిపణిని రూపొందించారు.

సరికొత్త యూఎల్‌పీజీఎం-వీ3కి హై డెఫినిషన్ హంగులున్న రెండు చానళ్లు కలిగిన సీకర్‌ను జతచేశారు. ఇది వివిధ లక్ష్యాలను గురిచూసి దాడి చేయగలుగుతుంది. దీనిని బహిరంగ క్షేత్రాల్లోనూ, ఎత్తయిన ప్రాంతాల్లోనూ దాడి చేయడానికి ఉపయోగించవచ్చు. దీనికి రాత్రి, పగలు కూడా అప్పగించిన పనిని పూర్తి చేసే సామర్థ్యంతో పాటు ప్రయోగానంతరం లక్ష్యాన్ని గాని, లక్ష్య బిందువును గాని మార్చడానికి వీలుగా రెండు వైపుల డేటా లింకును కూడా జోడించారు. ఈ క్షిపణిలో మూడు వార్‌హెడ్ ఐచ్ఛికాలున్నాయి: అవి.. ఆధునిక తరానికి చెందిన సాయుధ శకటాలను ధ్వంసం చేయగలిగిన రోల్డ్ హోమోజీనస్ ఆర్మర్ (ఆర్‌హెచ్ఏ).. పేలుడుకు ప్రతిస్పందించే కవచాన్ని (ఎక్స్‌ప్లోజివ్ రియాక్టివ్ ఆర్మర్.. ఈఆర్ఏ) కూడా దీనికి తోడుగా సమకూర్చారు. బంకరును నాశనం చేసే సత్తా కలిగిన ఒక భేదక, విస్ఫోటక వార్‌హెడ్ జోడించారు. ఉన్నతమైన ఘాతక పరిధి కలిగిన ప్రి-ఫ్రాగ్మెంటేషన్ వార్‌హెడ్ కూడా దీనికి అమర్చారు.

ఈ క్షిపణిని డీఆర్‌డీఓ ప్రయోగశాలలు అయిదు కలిసికట్టుగా అభివృద్ధిపరిచాయి. వాటిలో.. రిసర్చ్ సెంటర్ ఇమారత్, డిఫెన్స్ రిసర్చ్-డెవలప్‌మెంట్ లేబరేటరీ, టర్మినల్ బాలిస్టిక్స్ రిసర్చ్ లేబరేటరీ, హై-ఎనర్జీ మెటీరియల్స్ రిసర్చ్ లేబరేటరీ, ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్-డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రిసర్చ్ లేబరేటరీ.. ఉన్నాయి. ప్రస్తుత పరీక్షలను యాంటి-ఆర్మర్ కాన్ఫిగరేషన్‌ను దృష్టిలో పెట్టుకొని నిర్వహించారు.

ఈ క్షిపణిని మానవ ప్రమేయం ఉండని ఏరియల్ వెహికిల్ (యూఏవీ) నుంచి ప్రయోగించారు. దీనిని మన దేశానికి చెందిన ఒక అంకుర సంస్థ దేశవాళీ పరిజ్ఞానంతో రూపొందించింది. న్యూస్పేస్ రిసర్చ్ టెక్నాలజీస్ పేరుతో ఉన్న ఈ సంస్థ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తోంది. డీఆర్‌డీఓ అనేక ఇతర భారతీయ కంపెనీలు తయారు చేస్తున్న దూర శ్రేణి- అధిక సామర్థ్యం కలిగిన యూఏవీలతో పాటు యూఎల్‌పీజీఎం ఆయుధాల ఏకీకరణ ప్రక్రియను చురుకుగా ముందుకు తీసుకుపోతోంది. ఈ విశిష్ట ప్రాజెక్టును డెవలప్‌మెంట్ కమ్ ప్రొడక్షన్ పార్ట్‌నర్స్ (డీసీపీపీస్) అయిన అదానీ డిఫెన్స్, హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ (బీడీఎల్)లతో పాటు 30 వరకు ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలు తమ వంతు పాత్రను పోషించి, ఘనవిజయం దిశగా తీసుకుపోతున్నాయి.

యూఎల్‌పీజీఎం-వీ3 వ్యవస్థను అభివృద్ధిచేయడంతో పాటు పరీక్షలను విజయవంతంగా ముగించినందుకు డీఆర్‌డీఓతో పాటు పరిశ్రమ భాగస్వాములకు, డీసీపీపీలకు, ఎంఎస్ఎంఈలకు, అంకుర సంస్థలకు రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. కీలక రక్షణ టెక్నాలజీలను భారత పారిశ్రామిక రంగం అవగాహన చేసుకొని ఉత్పత్తి చేయుడానికి ఇక సిద్ధంగా ఉందనడానికి ఈ విజయం నిరూపించిందని ఆయన అభివర్ణించారు.

బృందాలను, డీసీపీపీలను, అంకుర సంస్థలను రక్షణ విభాగం పరిశోధన-అభివృద్ధి కార్యదర్శి, డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ అభినందించారు. ఇలాంటి ఆయుధాన్ని తయారు చేయడం ప్రస్తుత తక్షణావసరమని ఆయన అన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు



కరీంనగర్, జులై 25:(నేటినిజం ప్రతినిధి) శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని, ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి, వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని, మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు. తెలుగు సంవత్సరంలోని ఐదో వ ా స ం గ ా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి మరియు శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు. శ్రావణమాసం ప్రతి ఇంటికి పండుగ వాతావరణం తెస్తుందని, ఈ మాసాన్ని పలు పూజ కార్యక్రమాలతో కొనసాగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేయుడమే కాకుండా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హరితహారం లో మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

## -రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి

## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున లాయక్ పాషా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు పట్టణంలోని బింగి మహేష్ కళ్యాణ్ మండపం వద్ద మొక్కలు నాటారు. జన్మదిన వేడుకలు భాగంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అంతకుముందు భారీ గజమాలలతో లాయక్ పాషాను ఘనంగా సన్మానించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, బ్రెడ్ అందజేశారు . ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశం గా, సామాజిక దృక్పథంగా భావించాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాలుష్యాన్ని నివారించాల్సిన సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తాహార్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆయచితుల జితేందర్ రావు, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కార్యదర్శులు కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ రియాజ్, గంగాధర్, ఫహద్ పాషా ముషయిద్, జునైద్, ఇమ్రాన్ లతోపాటు కార్యవర్గం, సభ్యులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పంటల వివరాల నమోదులో 'సర్ డాటా' వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదన

## - ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం



హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజా&జనం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయుడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజా&జనాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అ ది క ా ర ు ల న ు ఆదేశించారు. ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు బఎనిబిష్ట్రవబితిఇ జీజూవతీబిబీతీవ టజీబిజీ ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు. అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రిగారు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. సమీరేందు మోహంతి మరియు శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ గారు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

అమరావతి, జులై 25:తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చఎంఎఓజీతీజీణజీటజీతీబతి క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# భూ భారతి దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం, జులై 25: భూ భారతి కింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలోని కామేపల్లి, సింగరేణి మండలాల తాసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్‌లైన్ పోర్టల్ లో నోటీసులు జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట కామేపల్లి, సింగరేణి మండల తాసీల్దార్లు సీహెచ్.సుధాకర్, ఎ.రమేశ్, అధికారులు ఉన్నారు.

# రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్

హైదరాబాద్, జులై 25: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మున్సిపల్ పరిధిలోని ఒక హోటల్‌లో ఇటీవల మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. కిచెన్‌లో అపరిశుభ్రంతో పాటు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్నరన్న ఆరోపణలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు.

అయితే హోటల్‌ను సీజ్ చేయవద్దని రాజేంద్రనగర్ సర్కిల్ 11, డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌ను కోరగా రూ. 5లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం శుక్రవారం రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అతడిపై కేసు నమోదు చేసి జ్యూడిషియల్ కస్టడీకి పంపించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.